శాసనమండలిలో ప్రతిపక్ష నేతగా బాధ్యతలు చేపట్టిన ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, చిత్రంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, తదితరులు



మధుసూదనాచారికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు, చిత్రంలో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, తదితరులు



బాధ్యతలు స్వీకరించిన మధుసూదనాచారితో స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రి శ్రీధర్‌బాబు, తదితరులు



మధుసూదనాచారితో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి, తదితరులు

ఎమ్మెల్సీ సిరికొండకు శుభాకాంక్షలు..

బాధ్యతలు చేపట్టే ముందు పూజ చేస్తున్న ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి

శాసనమండలిలో ప్రతిపక్ష నేతగా ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సిరికొండను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు , తదితరులు కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపి.. సత్కరించారు.

ఎమ్మెల్సీ సిరికొండతో మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి, దాసోజు శ్రవణ్, , శ్రీనివాస్, తదితరులు



మధుసూదనాచారిని సత్కరిస్తున్న ఎమ్మెల్సీ వాణీదేవి, తదితరులు

మన్సూరాబాద్, అక్టోబర్ 13: తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఉద్యమం ఉధృతంగా నడుస్తున్న తరుణంలో ఒక బీసీ నేత శాసన మండలిలో ప్రతిపక్ష నేతగా ఎన్నిక కావడం బీసీలకు శుభపరిణామ మని మాజీ ఐఏఎస్ అధికారి, బీసీ ఇంటలెక్చువల్ ఫోరం కన్వీనర్ చిరంజీవులు తెలిపారు. శాసనమండలిలో ప్రతిపక్షనేతగా బాధ్యతలు స్వీకరించిన ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారిని ఆదివారం చిరంజీవులు, సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షుడు చామకూర రాజు, తది తరులు మ ర్యాద పూర్వకంగా ఆయన కార్యాలయంలో కలిసి శుభా కాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ వనరుల పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు గోర శ్యాంసుందర్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకుడు రామన్నచారి,తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న బండ ప్రకాశ్, స్వామిగౌడ్, దేవీ ప్రసాద్, మహమూద్ అలీ, తదితరులు

వ్యవసాయ సహకార సంఘాన్ని సందర్శించిన

అమెరికా బృందం

శామీర్‌పేట సొసైటీని సందర్శించి.. రైతులకు అందిస్తున్న సేవలు తెలుసుకుంటున్న సెంట్రల్ అమెరికా హోండురస్ బృందం

శామీర్‌పేట, అక్టోబర్ 13 : రైతు సంక్షే మం కోసం వ్యవసాయ సహ కార సంఘాలు ఎంతో కృషి చేస్తున్నాయని ఎన్ఏఎఫ్ఎస్‌సీబీవో చైర్మన్ కొండూరి రవీందర్ అన్నారు. దేశంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలతో రైతులకు కలిగే ప్రయోజనాల గురించి అధ్యాయనం చేయ డానికి సెంట్రల్ అమెరికా (హోండురస్)40 మంది ప్రతినిధుల బృందం ముంబై, మహారాష్ట్ర, కోల్‌కతాతోపాటు శామీర్‌పేటలోని వ్యవసాయదారు ల సేవా సహకార సంఘాన్ని ఆదివారం సం దర్శించింది. ఈ సంద ర్భంగా రవీందర్‌రావు మాట్లాడుతూ ..తెలంగాణ రాష్ట్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అభివృద్ధి జరుగుతుందన్నారు. రైతులకు అందిస్తున్న రుణాలు, ఎరువులు, విత్తనాలు, ఫార్మ్ రైస్‌వన్ ప్రాజెక్టు, కూర గాయలు, పండ్లు కొనుగోలు కేంద్రాల గురించి పవర్ పాయింట్ ప్రజెం టేషన్‌తో వివరించారు. కార్యక్రమంలో డీసీసీబీ సీఈవో, డీసీసీబీ జీఎం, సంఘం వైస్ చైర్మన్, డైరెక్టర్ల సంఘం సీఈవో, సొసైటీ చైర్మన్ మధుకర్ రెడ్డి, వైస్‌చైర్మన్ ఐలయ్యయాదవ్, డైరెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.

వచన కవిత్వ కథలకు మార్గదర్శకుడు

శీలా వీర్రాజు

సమావేశంలో మాట్లాడుతున్న కవి నాశేశ్వరం శంకరం

రవీంద్రభారతి, అక్టోబర్ 13: ప్రము ఖ కవి, రచయిత శీలా వీర్రాజు సాహిత్యం, జీవితంపై నాదృష్టిలో అనే కార్యక్రమాన్ని ఆదివారం రవీంద్రభారతిలోని కాన్ఫ రెన్స్ హాల్‌లో నిర్వహించా రు.ఈ సందర్భంగా ప్రముఖ కవి, విమర్శకులు నాశేశ్వరం శంకరం .. శీలా వీర్రాజు పై సమగ్ర విశేష ప్రసంగం చేశారు. శీ లా వీర్రాజు ప్రయోగవాది, ఆయన ప్రధా నంగా మధ్య తరగతి జీవన సంవేదనను చిత్రించాడు.. గొప్ప సౌందర్యోపాసకుడు, ప్రకృతి అన్వేష కుడు, సహృదయ స్నేహశీలి అని అన్నారు. వచన కవిత్వ కథలకు మార్గ దర్శకుడన్నారు. తన ఆత్మకథను వచన కథాత్మక కావ్యంగా తొలిసారిగా విద్యార్థి దశలోనే బతుకుబాట అనే నవలను రచించారని చెప్పారు. తెలుగు సాహిత్యంపై చెదిరిపోని కవితాత్మక ప్రయోగవాద ముద్ర వీలా వీర్రాజు అని విశ్లేషించారు. ఈ కార్యక్రమంలో నందిని సిధారెడ్డి, మంద లపర్తి కిశోర్, డా.ఎస్.రఘు, శిఖామణి, శీలా సుభద్రాదేవి, రామిరెడ్డి సమ్మెట నగమల్లీశ్వరావు, ప్రొఫెసర్ చెన్నకేశవరెడ్డి పాల్గొన్నారు.

ఎన్టీఆర్ ఘాట్‌లో స్తంభించిన ట్రాఫిక్..

దసరా సెలవుల సందర్భంగా నగర ప్రజలు ఊర్లకు వెళ్లి.. తిరిగి వస్తున్న క్రమంలో ఎన్టీఆర్ ఘాట్ ప్రాంతంలో ఆదివారం సాయంత్రం ట్రాఫిక్ స్తంభించింది. ఎక్కడి వాహనాలు అక్కడే ఆగిపోగా.. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.. దసరాకు అందరూ ఊళ్లకు వెళ్లడంతో ఆదివారం ఉదయం ఖాళీగా దర్శనమిస్తున్న దిల్‌సుఖ్‌నగర్– ఎల్‌బీ నగర్ రోడ్డు, ఫ్లైఓవర్

నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమంలో చిన్నారులతో ముచ్చటిస్తున్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ కూతురు విజయలక్ష్మి

ఘనంగా అలయ్‌బలయ్

హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, హర్యానా గవర్నర్ దత్తాత్రేయ

సిటీబ్యూరో, అక్టోబర్ 13(నమస్తే తెలం గాణ): నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఆది వారం హర్యానా గవర్నర్ బండారు దత్తా త్రేయ, ఆయన కూతురు బండారు విజయ లక్ష్మిలు అలయ్ బలయ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ..తెలంగాణ సంస్కృతిని నలు దిశలా వ్యాప్తి చేస్తున్న కార్యక్రమం అలయ్‌బ లయ్ అని, తెలంగాణ ఉద్యమంలో పొలిటి కల్ జేఏసీ ఏర్పాటుకు స్ఫూర్తి ఈ కార్యక్రమ మని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ గ్రామీణ చేతివృత్తులు, కళారూపాలను ప్రద ర్శించామని, వీటిని కాపాడుకోవడానికి అవ సరమైన సహకారం చేస్తానని దత్తాత్రేయ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కళా రూపాలు, చేతివృత్తుల వాళ్లు, తెలంగాణ పిండివంటలు వచ్చిన వారిని విశేషంగా ఆక ట్టుకున్నాయి. సంప్రదాయనృత్యాలు, పోత రాజుల విన్యాసాలు, సదర్‌గేదెల సందడి, హైదరాబాద్ సంప్రదాయ మర్వా వాయిద్య సంగీతంతో పాటు తెలంగాణ పిండివంటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, తెలంగాణ ,ఉత్తరాఖండ్ గవర్నర్లు జిష్ణుదేవ్ వర్మ, గుర్మిత్ సింగ్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, బీజేపీ బీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపీ లక్ష్మణ్, ఎంపీ ఈటల రాజేందర్, బీఆ ర్ఎస్ నేతలు తలసాని, శ్రీనివాస్‌గౌడ్, పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, కేకే, వీహెచ్, ఏపీ మంత్రి సత్యకుమార్, తదితరులు పాల్గొ న్నారు.

గంగమ్మ ఒడికి దుర్గమ్మ..

దసరా శరన్నవరాత్రుల సందర్భంగా తొమ్మిది రోజులు భక్తుల నుంచి విశేషంగా పూజలందుకున్న దుర్గామాతను ఆదివారం హుస్సేన్‌సాగర్‌లో , ఇతర ప్రాంతాల్లో నిమజ్జనం చేశారు. భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో ఆయా ప్రాంతాలు సందడిగా మారాయి.

సికింద్రాబాద్ మినిస్టర్ రోడ్డులోని సాయిబాబా ఆలయంలో సాయిబాబా 106వ మహా సమాధి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం లక్ష పుష్పార్చన నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై బాబాకు పుష్పాలు సమర్పించారు

దసరా, వీకెండ్ సందర్భంగా ఆదివారం కొండాపూర్ శిల్పారామంలో నృత్య ప్రదర్శనలు చేస్తున్న దృశ్యం

పారా ఏషియన్ గేమ్స్‌లో మహేశ్‌కు అవకాశం

శామీర్‌పేట, అక్టోబర్ 13 : పారా ఏషి యన్ గేమ్స్‌లో మూడుచింతలపల్లి మండలం, లింగాపూర్ తండాకు చెందిన దివ్యాంగ క్రీడాకారుడు దీరావత్ మహేశ్‌కు అవకాశం లభించింది. గత నెల 19 నుంచి 25 వరకు జార్ఖండ్ రాష్ట్రం, రాంచీ పట్ట ణంలో జరిగిన త్రోబాల్ ఈవెంట్‌లో తెలం గాణ రాష్ట్రం నాలుగవ స్థానంలో నిలిచింది. దీంతో డిసెంబర్ 2 నుంచి 5 వరకు కాంబో డియా దేశంలో జరగబోయే జాతీయ జట్టులో మహేశ్‌కు స్థానం దక్కింది. ఈ పోటీల్లో పాల్గొనేందుకు రూ.89 వేలు కట్టాల్సి ఉం ది. వివిధ క్రీడల్లో దేశానికి ఎన్నో పథకాలు తీసుకువచ్చిన తనకు ఈ అవకాశం కల్పించేందుకు దాతలు ముం దుకు వచ్చి సహకరించాలని కోరారు. పూర్తి వివరాలకు ఫోన్: 8309300861కు సంప్రదిచాలని కోరారు.

దీరావత్ మహేశ్